క్లుప్తంగా

సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలి

ఖానాపురం : సోలార్ విద్యుత్‌ను ప్రజలు వినియోగించుకోవాలని టీజీరెడ్‌కో జిల్లా మేనేజర్ రాజేందర్ అన్నారు. మండలంలోని బుధరావుపేట, ఖానాపురం గ్రామాల్లో బుధవారం మోడల్ సోలార్ విలేజ్ స్కీంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఏఈఈ మంగమ్మ, టీజీరెడ్‌కో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గురిజాలలో వైద్యశిబిరం

నర్సంపేట రూరల్ : మండలంలోని గురిజాలలో జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ నాషిన్ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సందీప్, ఫార్మసీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్వేత, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

నర్సంపేట రూరల్ : అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట టౌన్ ఎస్సై రవికుమార్ బుధవారం తెలిపారు. ఖమ్మం జిల్లా ముస్తఫానగర్‌కు చెందిన కల్బూరి మధుకర్ వద్ద గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశారు. వీటి విలువ రూ. 10,330 ఉంటుందని తెలిపారు.

40 లీటర్ల గుడుంబా..

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరంలోని 15వ డివిజన్ పోతరాజుపల్లి శివారులో బోడు వద్ద గుడుంబా తయారీ కేంద్రంపై బుధవారం ఎస్సై అనిల్‌కుమార్ దాడులు నిర్వహించారు. దాడుల్లో నందనాయక్ తండాకు చెందిన భూక్య శంకర్ గుడుంబా తయారు చేస్తుండగా 800 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసి, 40 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మోకుదెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శిగా శ్యాంసుందర్



శ్యాంసుందర్‌ను సన్మానిస్తున్న రమేశ్

దుగ్గొండి: మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొమ్మగాని శ్యాంసుందర్ మోకుదెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్‌గౌడ్ బుధవారం నియామక పత్రం అందించి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా గౌడ కులస్తుల కోసం శ్యాం చేస్తున్న సేవలను గుర్తించి ప్రచార కార్యదర్శిగా నియమించామన్నారు. కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య, హన్మకొండ,, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్, గోపగాని వెంకట్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్, బొడిగె మల్లేశం, మేరుగు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్టీ హోదా రాజ్యాంగబద్ధమే'

నల్లబెల్లి : తెలంగాణ ప్రాంతంలోని సుగాలి, బంజారా, లంబాడీ, యానాది, ఎరుకల వర్గాలకు ఎస్టీ హోదా రాజ్యాంగబద్ధంగానే లభించిందని రిటైర్డ్ ఎంఈఓ మాలోత్ దేవా స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది ఈ వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించడాన్ని తప్పుపట్టారు. 1956లో అమలులోకి వచ్చిన షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్స్ చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో సుగాలి, బంజారా, లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చినప్పటికీ అప్పటి హైదరాబాద్ రాష్ట్రానికి చెందిన వారిని ఆ జాబితాలో చేర్చలేదని గుర్తు చేశారు. అందరూ కలిసికట్టుగా రిజర్వేషన్ రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బట్టు సాంబయ్య, దార రవి తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై హర్షం



మాట్లాడుతున్న మచ్చ కుమారస్వామి

రాయపర్తి : బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందడం హర్షనీయమని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బాణసంచా కాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల నాయకులు యాదగిరి, వెంకటేశ్వర్లు, మురళి, కాశీనాథం, ఎండీ.ఉస్మాన్, సురేందర్‌రావు, వెంకటేష్, నర్సింహమూర్తి, కుమార్, మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో అస్తవ్యస్తంగా రోడ్లు

- గుంతలు పడి బురదమయంగా మారిన రహదారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. గుంతలు పడి, బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తున్నాయి. వర్షాకాలం వస్తే ఒక ఊరి నుంచి మరో ఊరు వెళ్లడం కష్టంగా మారింది. మండలపరిషత్, తహసీల్దార్, మండల సమాఖ్య, వ్యవసాయశాఖ కార్యాలయాలకు వెళ్లే రహదారి గుంతలతో దర్శనమిస్తుంది. నిత్యం ఇదే రహదారిపై ప్రయాణించే అధికారులు నిధులు మంజూరు చేయకపోవడంపై అధికారుల పనితీరును ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతల రోడ్డుపై వెళ్లలేక ఎంపీడీఓ కార్యాలయం వెనుక వైపున ఉన్న దొడ్డిదారిన రాకపోకలు సాగిస్తున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. దేశాయిపల్లి–గుడిమహేశ్వరం గ్రామాల మధ్య కిలోమీటరున్నర రహదారి బురదమయంగా మారింది. భారీ గుంతలు ఏర్పడ్డాయి. అడవిరంగాపురంలో రహదారి చెరువుగా మారి ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. ఇంకా అనేక గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. అధికారులు, పాలకులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్లు వర్షాల వల్ల పాడై పోయాయి. వా టిన్నింటిని గుర్తించాం. నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని పీఆర్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు.



బురదమట్టితో దర్శనమిస్తున్న దేశాయిపల్లి నుంచి గుడిమహేశ్వరం వెళ్లే రోడ్డు



ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారి



చెరువులా తలపిస్తున్న అడవిరంగాపురం రోడ్డు

భూములన్నీ ఆ రోడ్డు వెంటే..



దేశాయిపల్లి, శంభయ్యపల్లి, గుడిమహేశ్వరం గ్రామాలకు చెందిన అనేక మంది రైతుల వ్యవసాయ భూములు దేశాయిపల్లి–గుడిమహేశ్వరం రోడ్డుకు ఇరువైపులా ఉన్నాయి. రోడ్డు బురదమయంగా ఉండడంతో ఎరువుల బస్తాలు తరలించడం, కూలీలను పనులకు తీసుకెళ్లడానికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

– కొల్లూరి రాజు, దేశాయిపల్లి

గుంతలతో ఇబ్బందులు



మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే సీసీ రోడ్డు గుంతలమయంగా మారి మట్టి రోడ్డును తలపిస్తుంది. వర్షం పడినప్పుడు గుంతలనిండా నీరు చేరి ఎక్కడ రోడ్డు ఉందో ఎక్కడ గుంత ఉందో తెలియడం లేదు. నిత్యం ఇదే రోడ్డు వెంట వెళ్లాల్సిన అధికారులు కార్యాలయాల వెనుకవైపు రోడ్డు వెంట వచ్చి వెళ్తున్నారు.

– తొగరు వెంకటేశ్వర్లు, దుగ్గొండి

ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు ప్రాధాన్యమివ్వాలి

- జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేశ్

నర్సంపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20 శాతం సీట్లు కేటాయించి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరవి పరమేశ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సందీప్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని బుధవారం హనుమకొండలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా తను తప్పక అమలు చేస్తానని తెలిపారు. యువత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పని చేసే ప్రతీ యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీలో అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్, నల్లబెల్లి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేశ్, బొంత రంజిత్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నరిగె ప్రవీణ్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్‌కె.షఫిక్, శ్రీకాంత్, అవినాష్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నర్సంపేట : చెన్నారావుపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా రెండోసారి గూడ మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన రమేశ్ తెలిపారు. మండలంలోని ఖాదర్‌పేటలో బుధవారం కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దామెరుప్పుల రాజు, ఉపాధ్యక్షులుగా కూస కుమార్, సాయిబాబా, కార్యదర్శి కేషపాక మల్లయ్య, కోశాధికారిగా గుంటి రాజశేఖర్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా కూస కర్నాకర్, ప్రధాన కార్యదర్శిగా లక్కర్సు రఘులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షులు ఈర్యానాయక్, వెంకన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గులాబీజెండా ఎగరడం ఖాయం

వర్ధన్నపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని ఎంపీటీసీ పరిధి చెన్నారం, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాల్లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన గాలికి వదిలేసిందని, సీఎం రేవంత్‌రెడ్డి తన కుర్చీని కాపాడుకోవడానికే నిరంతరం శ్రమిస్తున్నాడని ఎద్దేవా చేశాడు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, గుజ్జ గోపాలరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జ సంపత్‌రెడ్డి, ఏరుగొండ వేణుగోపాలరావు, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్, గ్రామ ఇన్‌చార్జ్‌లు దుగ్యాల మాధవరావు, పెంచాల కుమారస్వామి, బొచ్చు యాదగిరి, ఎండీ.రహీం, కొండేటి శ్రీనివాస్, మహేష్, తిరుపతి, సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

పరామర్శ

నెక్కొండ: మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మట్ట భిక్షపతి తండ్రి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. అనంతరం ఎల్లయ్య చిత్రపటం వద్ద ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్, మండల కార్యదర్శి అనుముల శ్రీధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నర్సంపేట : బీసీ సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి ఆవుల పృథ్వీరాజ్‌కు ఇటీవల గుండెకు స్టంట్ పడింది. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ద్యాగల శ్రీనివాస్ బుధవారం పృథ్వీరాజ్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీసీ సంఘం జిల్లా నాయకులు దాసరి చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా బహుజన నాయకులు మారపల్లి సమ్మయ్య, దుగ్గొండి మండల నాయకులు ఉన్నారు.

చెక్‌డ్యాం నిర్మాణానికి స్థల పరిశీలన



చెక్‌డ్యాం నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న ఈఈ సుధాకర్‌రావు

దుగ్గొండి : మండలంలోని ముద్దునూరులో చెరువు కొన్నేళ్లుగా వరద ప్రవాహం లేని కారణంగా నిండడం లేదు. దీంతో చెరువు పరిధిలోని ఆయకట్టు అంతా బీడు బారింది. దీంతో గ్రామ రైతులు సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన పరిశీలన కోసం నీటిపారుదలశాఖ అధికారులకు పురమాయించారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ ఈఈ సుధాకర్‌రావు బుధవారం గ్రామంలోని చెరువును సందర్శించారు. నల్లబెల్లి నుంచి నీరుకుళ్ల వైపు ప్రవహిస్తున్న ముద్దునూరు వాగు గుడుకుంట్ల శివారులో చెక్‌డ్యాం నిర్మించి నీటిని నిల్వ చేసిన అనంతరం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువును నింపడానికి పరిశీలన చేశారు. అనంతరం ఈఈ మాట్లాడుతూ చెరువును లిఫ్ట్‌ద్వారా నింపడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఈ రామకృష్ణ, ఏఈ శ్రీకాంత్, సుష్మ, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, బొల్లెపల్లి రాము, పసుల సదానందం, దుడ్డె కుమారస్వామి పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి

పర్వతగిరి : భారతీయ జనతా పార్టీ విజయం కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ మండల ఇన్‌చార్జ్ మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మండల అధ్యక్షుడు చీమల భిక్షపతి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏకాంతంగౌడ్, ప్రధాన కార్యదర్శులు బత్తిని దేవేందర్, జాటోతు రవి, యువమోర్చా మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్, పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన



నర్సంపేట : కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



దుగ్గొండి: నాచినపల్లిలో ..



ఏకాదశ మహావ్యాస రుద్రాభిషేకంలో..

సాక్షి, నెట్‌వర్క్ : నర్సంపేట పట్టణంలోని 15వ వార్డు తెలంగాణ కాలనీలో, దుగ్గొండి మండలంలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహిళా భక్తులతో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అలాగే నర్సంపేటలోని ఆర్యవైశ్య సంఘం వాసవీ యువజన సంఘం ఆధ్వర్యంలో 52 మంది దంపతులు పాల్గొనగా వేద పండితులు అయినవోలు కృష్ణమూర్తి బృందంచే ఏకాదశ మహావ్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమాల్లో మహిళలు పెద్ద ఎత్తున వచ్చి మహాలక్ష్మీదేవిని ఆరాధించారు.

వివేకానంద ఆశయాలను కొనసాగించాలి



వివేకానంద విగ్రహావిష్కరణలో పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : వివేకానంద ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కాట్రపల్లిలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని యువకులను అభినందించారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల్లోని వినాయక మండపానికి రూ.2016ల చొప్పున అందించారు. మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి మధు, ఎస్టీయూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్‌రాథోడ్, పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల భద్రతే లక్ష్యం

- డివిజనల్ ఇంజనీర్ ఆనందం

వర్ధన్నపేట : విద్యుత్ వినియోగదారుల భద్రతే లక్ష్యంగా అధికారులు 'పొలం బాట'కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డివిజనల్ ఇంజనీర్ ఆనందం, ఇన్‌చార్జ్ డిప్యూటీ ఇంజనీర్ నటరాజు తెలిపారు. బుధవారం పొలంబాట కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట సెక్షన్ పరిధిలోని దమ్మన్నపేట లో గ్రామస్తులకు, రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం గ్రామంలోని ఎస్ఎస్–118, 63 కేవీఏ డిస్ట్రిబ్యూషన్ పరిధిలో ఉన్న ఆరు ప్రమాదకర పాయింట్లను గుర్తించి వెంటనే సరిదిద్దారు. అలాగే రోడ్డు క్రాసింగ్ వద్ద రెండు స్తంభాల ఏర్పాటు, మూడు చోట్ల వదులుగా ఉన్న విద్యుత్ తీగల బిగింపు, ఆరు చోట్ల స్పేసర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ తరుణ్, లైన్‌ఇన్‌స్పెక్టర్లు చంద్రమోహన్, రాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న అధికారులు

గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



దామెర చెరువు వద్ద వివరాలు అడిగి తెలుసుకుంటున్న అధికారులు

నర్సంపేట: గణేశ్ నిమజ్జనం సందర్భంగా దామెర చెరువు వద్ద విద్యుత్ అంతరాయం జరగకుండా, ఎత్తయిన వినాయకులను నిమజ్జనం కోసం తీసుకెళ్లేటప్పుడు కిందికి ఉన్న లైనులను పైకి లేపించి ప్రమాదం జరుగకుండా చూడాలని వరంగల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.గౌతంరెడ్డి విద్యుత్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎత్తయిన విగ్రహాలను ఎస్ఈ కె.గౌతమ్‌రెడ్డి డీఈ పి.తిరుపతిరెడ్డి బుధవారం సందర్శించి విద్యుత్ సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట ఏడీఈ సీహెచ్.రాజేష్ రెడ్డి, బి.లక్ష్మణ్, ఎస్.విజయభాస్కరావు, ఉన్నారు.

విద్యుత్ వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలి

వినాయక నిమజ్జన వేడుకల్లో విద్యుత్ వినియోగంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద అలాగే నిమజ్జనోత్సవ వేడుకల్లో నిర్వాహకులు విద్యుత్ వినియోగించే ముందు పలు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలన్నారు.

తల్లిదండ్రుల భాగస్వామ్యం అభినందనీయం

- నల్లబెల్లి ఎంఈఓ అనురాధ



నల్లబెల్లి: మాట్లాడుతున్న ఎంఈఓ అనురాధ



ఖానాపురం : చార్ట్ బోధనలను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీదేవి

నల్లబెల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులను హెచ్ఎం శ్రీదేవి భాగసామ్యం చేయడం అభినందనీయమని ఎంఈఓ అనురాధ అన్నారు. మండలంలోని రాంతీర్థం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం తల్లిదండ్రులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో మరమ్మతులు చేపట్టిన తరగతి గదిని ఎంఈఓ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. స్వచ్ఛందంగా పనులు చేపట్టిన కోడూరి తరుణ్, దామర రాజేష్, చేరాలు, సుమలత, రెడ్డి రవళిలను శాలువాలతో సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుజాత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

ఖానాపురం : విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని ఎంఈఓ శ్రీదేవి అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో టీఎల్ఎం మేళా కార్యాక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధనలు చేయాలన్నారు. చార్ట్‌ల ద్వారా బోధనలు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం హుస్సేన్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర ప్రకటించాలి



నర్సంపేట రూరల్ : తహసీల్ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



సంగెం : నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌కేఎం నాయకులు

సాక్షి, నెట్‌వర్క్ : పత్తి దిగుమతులపై ఎత్తివేసిన పన్నులను పునరుద్ధరించాలని, పత్తికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.10,075లు ప్రకటించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్,సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు సోమిడి శ్రీనివాస్, నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నర్సంపేట, దుగ్గొండి, సంగెం, గీసుకొండ మండలాల్లోని తహసీల్దార్ల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహ సీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి విదేశీ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ మనదేశ రైతుల ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. విదేశీ పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాలను ఎత్తివేయడం ఆందోళనకరమన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పాల్గొన్నారు.



గీసుకొండలో..



దుగ్గొండి: డీటీకి వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

యూరియా కోసం బారులుదీరిన రైతులు



నెక్కొండ: యూరియా కోసం క్యూలో ఉన్న రైతులు



సంగెం : క్యూలో చెప్పులు పెట్టిన రైతులు

సాక్షి,నెట్‌వర్క్ : యూరియా కోసం నెక్కొండ, సంగెం, ఖానాపురం మండలాల రైతులు యుద్ధం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. బుధవారం పలు గ్రామాల రైతులు మన గ్రోమోర్‌కు యూరియా వచ్చిందన్న ఖానాపురం మండలంలోని రామలింగయ్యపల్లి, ధర్మరావుపేట సొసైటీ గోదాంలకు మంగళవారం అర్ధరాత్రి నుంచి బారులుదీరారు.వారం రోజుల నుంచి యూరియా కోసం ఎక్కడబడితే అక్కడికి వెళ్తున్నా.. యూరియా దొరకడం లేదని రైతులు వాపోయారు. ఆధార్ కార్డుకు రెండేసి యూరియా బస్తాలు ఇస్తున్నా.. సాగు చేసిన పంటలకు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309 (వర్ధన్నపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944